بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 15.07.2022 (Telugu)**

## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో జరిగిన యమామ యుద్ధములో అనుచరుల గొప్ప త్యాగముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.07.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ (రజి) కాలములో తిరుగుబాటుదారులైన మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధముల ప్రస్తావన కొనసాగుతుంది. హజ్రత్ ముహాజిర్ (రజి)ను సన్‌ఆలో మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా సఫలము లభించిన తర్వాత స్థిరత్వము కలిగినందున ఆయా చర్యల గురించి హజ్రత్ అబూబక్ర్ (రజి) కు సమాచారము అందించబడెను. ఇష్టమున్నచో యెమెన్‌లో నివాసముండవచ్చును లేదా తమ బదులు మరొకరిని నియమించి తాము మదీనాకు తిరిగి రావచ్చునని మఆజ్ బిన్ జబల్ (రజి), యెమెన్‌లోని ఇతర నాయకుల అభీష్టమునకు హజ్రత్ అబూబక్ర్ (రజి) వదిలి పెట్టిరి. కావున అనంతరం అందరు మదీనాకు తిరిగి చేరుకొనిరి. ఇక్రమ (రజి)తో కలిసి హజర్‌మౌత్‌లో జియాద్ బిన్ వలీద్ (రజి)కు సహకరించమని హజ్రత్ ముహాజిర్ (రజి)కు ఆదేశము అందెను. హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్యహ్ (రజి) చేరుకునేంత వరకు కందా తెగలోని మార్గభ్రష్టులు, జకాత్ తిరస్కృతులైన ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టకుండా నిరీక్షించిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశమును పాటిస్తు హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్యహ్ (రజి) సన్‌ఆ నుండి హజ్రత్ ఇక్రమా (రజి) అబ్యన్ నుండి హజర్‌మౌత్‌కు సంకల్పిస్తు బయలు దేరిరి. మఆరిబ్ ప్రాంతములో ఇద్దరు కలుసుకొనిరి.

కందాలోని ఒక నవయువకుడు హజ్రత్ జియాద్ (రజి)కు తన సోదరుని ఒంటెను జకాత్ రూపంలో అందించెను. జకాత్ గుర్తుగా హజ్రత్ జియాద్ (రజి) దానిని నిప్పురవ్వతో కాల్చిరి. అనంతరం ఆ నవయువకుడు ఒంటెను మార్చాలని కోరెను. కాని హజ్రత్ జియాద్ (రజి) అంగీకరించలేదు. ఆ నవయువకుడు తన తెగ ప్రజలను సహాయము కొరకు పిలిచెను. అబూసమీత్, అతని సహచరులు బలవంతంగా ఆ ఒంటెను విడిచిపెట్టిరి. కనుక హజ్రత్ జియాద్ (రజి) అబూసమీత్, అతని సహచరులను బంధించిరి. ఆ ఒంటెను కూడ అదుపులోకి తీసుకొనిరి. వారు ఇతర తెగల ప్రజలను కూడ సహాయము కొరకు పిలుచుకొనిరి. హజ్రత్ జియాద్ (రజి) దాడి చేసి వారిలోని చాలా మందిని హత్య చేసిరి,

మరికొందరు పారిపోయిరి. హజ్రత్ జియాద్ (రజి) వారి ఖైదీలను కూడ విడిచిపెట్టిరి. విడుదలైన తర్వాత తిరిగిపోయి వారు యుద్ధమునకు సన్నాహాలు చేయసాగిరి. కావున బనూ అమర్, బనూ హారిస్, అష్అస్ బిన్ ఖైస్, సమత్ బిన్ అస్వద్ జకాత్ చెల్లించుటకు నిరాకరించి, మార్గభ్రష్టులైరి. హజ్రత్ జియాద్ (రజి) బనూ అమర్‌పై దాడి చేసిరి. వారిలోని చాలా మందిని హతమార్చి, ఇంకా చాలా మందిని బంధించి మదీనాకు పంపించిరి. మార్గమధ్యలో అష్అస్, బనూ హారిస్ ప్రజలు దాడి చేసి ముస్లిముల చెర నుండి తమ ఖైదీలను విడిపించుకొనిరి. ఈ సంఘటన తర్వాత చుట్టుప్రక్కల అనేక తెగలు కూడ వారితో కలిసిపోయినవి. వారు కూడ మార్గభ్రష్టులైనట్లు ప్రకటించిరి.

కందా ప్రజలు హజర్‌మౌత్ సమీపములో నజీర్ నామము గల కోటలో తల దాచుకొనిరి. హజ్రత్ జియాద్ (రజి), హజ్రత్ ముహాజిర్ (రజి), హజ్రత్ ఇక్రమ (రజి) సైన్యము ఐదు వేల అనుచరులైన ముహాజిర్లు, అన్సార్లు, ఇతర తెగలతో సిద్ధమైనది. నజీర్ కోటలో తల దాచుకున్న ప్రజలు ఇంత పెద్ద సైన్యమును చూసి భయపడిరి. తలదాచుకున్న ప్రజల నాయకుడు అష్అస్ తనకు, తన తొమ్మిది మంది సహచరుల ప్రాణ రక్షణ ఒప్పందముతో కోట తలుపులు తెరిచిరి. భయంకరమైన యుద్ధము తర్వాత ముస్లిములను విజయము వరించెను. హజ్రత్ ఇక్రమ (రజి) విజయ వార్తతో, ఖైదీలతో పాటు హజ్రత్ అబూబక్ర్ (రజి) వద్దకు చేరుకొనిరి. ఖైదీలందరిని హజ్రత్ అబూబక్ర్ (రజి) విడుదల చేసిరి. హజ్రత్ ఉమర్ (రజి) కాలములో ఇరాఖ్, సిరియాలో జరిగిన యుద్ధములలో అష్అస్ కీలకమైన సేవలందించిరి. తద్వారా వారి గౌరవము పెరిగినది. పూర్తిగా శాంతి భద్రతలు ఏర్పడేంతవ రకు హజ్రత్ ముహాజిర్ (రజి), హజ్రత్ ఇక్రమ (రజి) కందాలోనే నివాసముండిరి. తిరుగుబాటుదారులైన మార్గభ్రష్టులతో జరిగిన యుద్ధములలో ఇవి చివరివి. వీటి తర్వాత అరబ్‌లో పూర్తిగా తిరుగుబాటు అంతమైనది. తెగలన్నియు ఇస్లాం ప్రభుత్వ అధీనములో చేరినవి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ఉపదేశించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత ప్రవక్తుత్వ ప్రకటన చేసిన ప్రతి ఒక్కరితో అనుచరులు యుద్ధము చేశారని రచించుట అనుచరుల అభిప్రాయాలకు విరుద్ధమైన విషయము. ఇస్లామీయ లిటరేచర్ బాగా చదివినట్లు మౌలానా మౌదూది గారు పెద్ద దావా చేశారు. ఈ విషయము గురించి తమ అభిప్రాయము తెలిపే ముందు కనీసం ఇస్లామీ చరిత్రను లోతుగా చదివి వుంటే బాగుండేది. ముసైలమ కజ్జాబ్, అస్వద్ అన్సీ, సజాహ్ బిన్తె హారిస్, తులైహ బిన్ ఖువైలద్ అసదీ లాంటి వీరందరు మదీనా ప్రభుత్వ విధేయతను నిరాకరించిన వారే. తమ తమ ప్రాంతములో వీరు తమ ప్రభుత్వములను ప్రకటించుకొనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు వ్రాసిరి. ప్రభుత్వ తిరుగుబాటుదారులతో మాత్రమే అనుచరులు యుద్ధము చేశారు. వారు పన్ను చెల్లించుటకు నిరాకరించి, మదీనాపై దాడి చేసిరి. ఇస్లాం చరిత్రను కల్పితము చేసి ప్రవేశపెట్టేవారు ఇస్లాం సేవ చేయడం లేదు. వారి ఉద్దేశ్యము ఇస్లాం సేవ అయినచో వారు సత్యమునకు అన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెను. తప్పుడు సమాచారము, సంఘటనలను కల్పితం చేసి ప్రవేశపెట్టకుండా జాగ్రత్త పడవలెను.

ఒక చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. ఇప్పుడు అరబ్‌లోని తిరుగుబాటులు మొత్తం అంతమైపోయెను.

మార్గభ్రష్టులందరిని శిక్షించిరి. ఈ దేశవ్యాప్త కుట్రలను ఎంతో ప్రణాళికబద్ధంగా, వేగంగా అణచివేయుటలో హజ్రత్ అబూబక్ర్ (రజి) గొప్ప, అద్భుత ప్రతిభ కనబర్చిరి. అడుగడుగున వారికి దైవ సహాయ, సహాకారములు లభించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక సంవత్సరం కంటే తక్కువ సమయములోనే మార్గభ్రష్టత్వ, తిరుగుబాటు మోసమును అదుపు చేయుట, ఇరబ్‌లో ఇస్లాం ప్రభుత్వమును మరల స్థాపించుట నిజంగానే ఒక మహిమాన్విత ఘనకార్యము. ఇస్లాం వజయము వలన హజ్రత్ అబూబక్ర్ (రజి) కు చాలా సంతోషము కలిగినది. కాని ఈ ఆనందములో గర్వము, అహంకారము నామమాత్రంగా కూడ లేకుండెను. ఎందుకనగా ఇదంతా కేవలం అల్లాహ్ తఆలా కృప, దయతో జరిగినదని వారికి తెలుసు. పిడికెడు ముస్లిములతో అరబ్‌లోని మార్గభ్రష్టుల వీర సైనికులను ఎదురించి, ఓడించి ఇస్లాం పతాకమును అత్యంత గొప్పగా మరల ఎగురవేయుట సులభంగా సాధ్యము కాని విషయము.

మార్గభ్రష్టులతో యుద్ధములు, ప్రణాళికలు ముగిసిన తర్వాత భవిష్యత్తు చర్యల గురించి ప్రణాళికలు రచించుటలో హజ్రత్ అబూబక్ర్ (రజి) నిమగ్నమైరి. అనగా అరబ్, ఇస్లాంకు ప్రాచీన శత్రువులైన ఈరాన్, రోమ్ ప్రభుత్వముల నుండి శాశ్వతంగా రక్షణ పొందుటకు ఎలాంటి ప్రణాళిక రచించాలో ఆలోచిస్తుండిరి. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములో కూడ ఈ రెండు శక్తులు అరబ్‌ను తమ అధీనములో వుంచుకొనుటకు ఆశిస్తుండెను. వారు (సల్లం) పరమపదించిన తర్వాత చాలా ప్రాంతములు, తెగలలో మార్గభ్రష్టత్వము, తిరుగుబాటు అగ్ని సెగలు ఎగిసిపడి మదీనా ప్రభుత్వమునకు కూడ పాకినవి. ఈ సందర్భమును సదవకాశముగా భావిస్తు హర్క్యూలస్ సైన్యములు సిరియాలో, ఈరాన్ సైన్యములు ఇరాఖ్‌లో గుమికూడడం మొదలయ్యెను. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) కు హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు వ్రాసిరి. ఇరాఖ్‌కు చేరుకొని ప్రజలను తమతో కలుపుకొనుము. వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించుము. వారు స్వీకరించినచో మంచిది లేనిచో వారితో పన్ను వసూలు చేయుము, వారు నిరాకరించినచో వారితో యుద్ధము చేయుము.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) సైన్యము చాలా తక్కువ వుండెను. ఎందుకనగా ఒకటి దానిలో పెద్ద భాగము యమామ యుద్ధము కొరకు పనికి వచ్చెను. రెండవది సైన్యములో చేరుటకు ఎవరిని బలవంతము పెట్టకూడదని, మార్గభ్రష్టుడైన వ్యక్తి మరల ఇస్లాం స్వీకరించినను ఖలీఫా అనుమతి లేనిదే ఇస్లామీయ సైన్యములో చేర్చుకోకూడదని హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆదేశించి యుండిరి. కావున హజ్రత్ ఖాలిద్ (రజి) మరింత సైన్యము కొరకు మనవి చేసిరి. బదులుగా ఖాఖా బిన్ అమర్ అనే వ్యక్తిని హజ్రత్ అబూబక్ర్ (రజి) పంపించిరి. ప్రజలు ఆశ్చర్యము వ్యక్తపరచగా ఏ సైన్యములో ఖాఖా లాంటి వ్యక్తి పాల్గొనునో అదెన్నడు పరాజయం చెందదని సమాధానమిచ్చిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత సంకోచించకుండా ఇస్లాంపై నిలకడగా వుంటూ మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా యుద్ధములు చేసిన వారిని తమ సైన్యములో చేర్చుకోవాలని హజ్రత్ ఖాలిద్ (రజి) కు వ్రాసిరి. ఈ ఉత్తరము అందిన తర్వాత హజ్రత్ ఖాలిద్ (రజి) తమ సైన్యమును క్రబద్దీకరించసాగిరి.

ఇరాఖ్ వ్యవసాయదారుల విషయములో ఎంతో చక్కటి చతురతను హజ్రత్ అబూబక్ర్ (రజి) ప్రదర్శించిరని చరిత్రలో వ్రాసి వుంది. అరబ్బులు ఇరాఖ్ భూములలో కౌలుదారులుగా పని చేసేవారు.

ఈరానీ భూస్వాములు నిరుపేద కౌలుదారులను విపరీతంగా హింసించేవారు. వారితో బానిసల వలె వ్యవహరించేవారు. హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు ఆదేశించిరి. ఈ యుద్ధములలో అరబ్ కౌలుదారులను ఏమాత్రం ఇబ్బందికి గురి చేయకూడదు, వారితో ఎలాంటి దుష్ప్రవర్తన చేయకూడదు. ఇక్కడ అరబ్బుల ప్రభుత్వము ఏర్పడినచో వారి పీడిత జీవిత రోజులు అంతమైపోవునని, వారు తమ సహజాతీయుల పరిపాలనలో నిజమైన న్యాయము, ధర్మబద్ధమైన స్వాతంత్ర్యము, సమానత్వము పొందుదురని వారికి భావన కల్పించవలెను. హజ్రత్ అబూబక్ర్ (రజి) అవలంభించిన ఈ చతురత ముస్లిములకు అంతులేని ప్రయోజనము కలిగించెను. వారి విజయముల మార్గములు సుగమమైనవి. ముందుకు వెళ్తున్నకొద్దీ వెనుక నుండి ఎవరైనా దాడి చేసి వారి మార్గమును మూసివేసే ప్రమాదము లేకుండా పోయెను.

హుజూరె అన్వర్ చివరలో ఇట్లనిరి. దీని తర్వాత సంభవించిన యుద్ధములు, లభించిన విజయముల ప్రస్తావన తర్వాత జరుగును. ఇన్‌షాఅల్లాహ్.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |